స్వచ్ఛతా హీ సేవాలో యువత కీలకపాత్ర పోషించాలి

విశాలాంధ్ర - పలాస : స్వచ్ఛతా హీ సేవాలో యువత కీలకపాత్ర పోషించాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మీ అన్నారు. శుక్రవారం పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సేవాభావం అలవర్చు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.డి పి.మధు, అధ్యాపకులు బి.నర్సింహులు, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

22న మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - మందస : మందసలో ఈ నెల 22వ తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సూర్యోదయ స్కూల్, అగ్నిగంగ జ్యూయలర్స్ ప్రతినిధి మోణంగి మధుబాబు తెలిపారు. నవతరం సేవా సంఘం సౌజన్యంతో మిషన్ తలసేమియాలో భాగంగా అగ్రహంవీధిలో గల సూర్యోదయ స్కూలు ఆవరణలో శిబిరం నిర్వహిస్తామన్నారు. మరెన్ని వివరాలకు 9949003521, 8919141746 పోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి, సంక్షేమం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : కూటమి ప్రభుత్వంతో పేదప్రజల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవు తుందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్. ఎల్. నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలం కోటపాడులో ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమం, సచివాలయ సిబ్బందితో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ వందరోజుల్లో ప్రభుత్వం చేపట్టిన ముఖ్య మైన కార్యక్రమము వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు లమ్మత చక్రవర్తి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే చినతూంగాం పంచాయతీలో, సర్పంచ్ సిమ్మ గోవిందరావు, మండల పంచాయితీ కార్యదర్శిల సంఘము అద్యక్షులు, దుంపల శ్రీనివాసరావుల అధ్వర్యంలో, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - పలాస : ప్రభుత్వం అంగ న్వాడీ కేంద్రాలు ద్వారా పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం ద్వారా ఆరోగ్యం సాధ్యమవుతుందని పలాస కాశీబుగ్గ మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 4వ వార్డులో పౌష్టికాహార వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టి కాహారంపై గర్భిణీలు, బాలింతలు అవగాహన పెంచుకోవాలని, పౌష్టికాహారం వలన కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జీ సి.హెచ్.రామక్రిష్ణ, జనసేన నాయకులు టి.దేవ రాజు, ప్రధానోపాధ్యాయులు టి.పాపారావు, అంగ న్వాడీ కార్యకర్తలు టి.లలిత, ఇందుమతి, పి.లక్ష్మీ, జయలక్ష్మీ, పి.స్వాతి, రేవతి, ఎఎన్ఎం ఇంద్రా, ఆశావర్కర్లు రజని, పద్మ, లలితలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రామస్థాయిలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ సహకారం అందించి గ్రామాలు పచ్చని రంగులో మంచి వాతావరణం ఇచ్చే విధంగా ఉండాలని దీనికి ప్రజలు సహకారం అవసరమని నర్సన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. జలుమూరు మండలం కరంజ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వంద రోజులు పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి.లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, స్థానిక సర్పంచ్ జుత్తు నేతాజీ, మాజీ సర్పంచ్ జుత్తు అప్పలనాయుడు, పలువురు నేతలు అధికారులు పాల్గొన్నారు, అనేక ప్రాంతాల్లో శాసనసభ్యులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

ప్రజలకు మంచి చేసేదే మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో ప్రజలకు ప్రయోజనం కలిగించే సంక్షేమపథకాలను అందించడం ద్వారా మంచి చేసేదే మంచి ప్రభుత్వమని మండల టీడీపీ అద్యక్షులు, సీహెచ్ రామ్మోహన్, ఎంపీడీవో హరిహరరావు అన్నారు. మండలకేంద్రం లావేటి వీధిలో శుక్రవారం సాయంత్రం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ పాలన లో అప్పులుపాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి సంక్షేమపథకాలను అమలు చేయగల సత్తా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. 100 రోజులు పూర్తయిన కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగిడి లక్ష్మి, ఈవో మోహన్ బాబు, ఎంపీటీసీలు అనకాపల్లి వాణి, బడాన శేషాగిరినాయుడు, నాయకులు శంకర బాస్కర్, కె.శ్రీనివాసరావు, పాపారావు, మాజీ సర్పంచ్ ప్రతినిధి అనకాపల్లి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎ.పి.హెచ్.బి కాలనీ కార్గిల్ పార్క్ వద్ద నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్య క్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారు. ఇది మంచి ప్రభుత్వం! ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజల చేత అనిపించుకుంటోంది ఈ కూటమి ప్రభుత్వం. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసే కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు. అంతే కాకుండా ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు 3500 కోట్లు రుణాలు : లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.సూర్యకుమార్

విశాలాంధ్ర - కాశీబుగ్గ : 2024-25 ఏడాదిలో ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 3500 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్యకుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ బ్యాంక్ మేనేజర్లు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, వెలుగు, మెప్మా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో ఈ ఏడాది 3148 కోట్లు రైతులకు రుణాలు మంజూరు చేయాల్సి ఉండగా అంతకు మించి 3500 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రబీ సీజన్‌లో 2099 కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలో సుమారు 50వేలు డ్వాక్రా సంఘాలుండగా గత ఏడాది 1200 కోట్లు రుణాల ఇచ్చేందుకు లక్ష్యం కాగా 2200 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది 2వేల కోట్లు రుణాలు మంజూరు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు సుమారు 500 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పి.ఎం. విశ్వకర్మ పథకంలో భాగంగా 18 రకాల కులవృత్తులకు లక్ష నుంచి 3 లక్షల వరకు రుణాల ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇచ్చిన రుణాలకు కేవలం 5శాతం మాత్రమే వడ్డీ పడుతుందన్నారు. టిట్కో గృహాలకు ఇప్పటికే రుణాలు ఇవ్వడం జరిగిందని, ఇంకా ఎవరికైనా రుణాలు అవసరముంటే రుణాలిచ్చేందుకు బ్యాంకర్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. పి.ఎం.ఇ.జి.పి, పి.ఎం.ఎఫ్.ఎం.ఇ, ముద్రా, పి.ఎం.ఎస్.వి.ఎన్ పథకాల ద్వారా వ్యక్తిగత రుణాలను 30శాతం సబ్సిడీపై మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో ఎస్.రమేష్‌నాయుడు, జెఎంఎల్‌బిసి కన్వీనరు హరి, ఆర్.శెట్టి డైరెక్టర్ శ్రీనివాసరావు, వివిధ బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

ఉద్దేశ్యపూర్వకంగానే తిరుమల ప్రసాదం అపవిత్రం

ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద

విశాలాంధ్ర - పొందూరు : అన్యమతస్తుడైన జగన్మోహనరెడ్డి కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవం వెంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం, అన్నప్రసాదాన్ని ఉద్దేశ్యపూర్వకంగానే అపవిత్రం చేసారని ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ అధ్యక్షులు, కృష్ణాపురం ఆనందాశ్రమ పీఠాధిపతి స్వామి శ్రీనివాసానంద అన్నారు. మండలం కృష్ణాపురం ఆనందాశ్రమంలో శు క్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయాలలో లబ్ధి పొందేందుకు క్రైస్తవుడైన జగన్మోహనరెడ్డి హిందూత్వం తోలుకప్పుకుని కోట్లాదిమంది హిందువులను మోసం చేసి తిరుమల, తిరుమల పవిత్రతను పూర్తిగా మంటగలిపాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, చేపనూనె వంటి పదార్థాలను కలిపి వెంకటేశ్వరస్వామినే అపహాస్యం చేస్తారా అని విమర్శించారు. అన్యమతస్తులైన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిలకు పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవి ఇచ్చి తిరుమలను భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో స్వామి భక్తులు ఎంతో పవిత్రంగా భావించే ప్రసాదాన్ని కలుషితమం చేసి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. వెంకటేశ్వరస్వామికి అపచారం చేసినవారికి ఈ దేవదేవుడే శిక్ష విధిస్తాడన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో తప్పుడు ప్రచారాలు చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు భయంలేకుండా పవిత్రమైన ప్రసాదాన్ని అపవిత్రం చేసారన్నారు. ప్రభుత్వం దీనిపై సంపూర్ణ విచారణ జరిపి బాధ్యులైన వారందరిపైనా చర్యలు తీసుకుని భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని కోరారు.

100 రోజుల్లో ఎంతో అభివృద్ధి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : 100 రోజుల కూటమి ప్రభుత్వం పాలనలో ఎంతో అభివృద్ధి సాధించినట్టు స్థానిక శాసన సభ్యుడు నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని కుప్పిలి గ్రామంలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నట్టు చెప్పారు. రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్తున్నట్టు చెప్పారు. మెగా డిఎస్సీ, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, సామాజిక పింఛను రూ.4 వేలకు పెంపు తదితర కార్యక్రమాలతో అన్ని వర్గాలకు చేదోడు వాదోడుగా ప్రభుత్వం నిలుస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి విశ్వక్సేన్, ఎచ్చెర్ల, లావేరు మండలాల టీడీపీ అధ్యక్షుడు బెందు మల్లేశ్వరరావు, ముప్పిడి సురేష్, కూటమి నేతలు సంపతిరావు నాగేశ్వరరావు, బల్లాడ అరుణ, అన్నెపు భువనేశ్వరరావు, గాలి వెంకటరెడ్డి, పైడి ముఖలింగం, గూరు జగపతిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ స్టిక్కర్లు అతికించి 100 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.

మత్తు పదార్థాలు వినియోగిస్తే భవిష్యత్తు అంధకారం

విశాలాంధ్ర - టెక్కలి : మత్తు పదార్థాలు వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని స్థానిక అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలన అనే అంశం పై శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 600 మంది విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా గంజాయి అమ్మకాలు, గంజాయి ఎగుమతి దిగుమతులు చేసిన, గంజాయి పంటను పండించిన చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు, శిక్షలు ఉంటాయని తెలిపారు. అలాగే ఈ మధ్యకాలంలో అనేకమంది విద్యార్థులు సైబర్ నేరాలలో చిక్కుకుంటున్నారని వాటిపై జాగ్రత్తగా ఉండాలని, రహదారి ప్రమాదాలు, ఈవిటీజింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు రూ.38 లక్షలు సాయం అందించిన 1998 డీఎస్సీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం



విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం రాజపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అనంతరం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు 1998 డీఎస్సీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సభ్యులు కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు 38,11,500 లక్షల రూపాయల ఒకరోజు వేతనాన్ని సేకరించిన విరాళాన్ని ప్రకటించారు. అందుకు సంబంధించిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి సహాయాన్ని అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కామేశ్వర రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా మండల మహిళా సమాఖ్య ఎన్నిక

విశాలాంధ్ర - పొందూరు : మండల మహిళాసమాఖ్య (ఎంఎంఎస్) కార్యవర్గం శుక్ర వారం ఏకగ్రీంగా ఎన్నికైంది. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం జి. శ్యామలరావు అధ్యక్షతన జరిగిన ఎంఎంఎస్ ఎన్నికలలో మండలంలో గ్రామసంఘాల అధ్యక్షులు ఎంఎం ఎస్ అధ్యక్షురాలిగా కింతలి గ్రామానికి చెందిన పైడి అరుణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా మండలకేంద్రం పొందూరుకు చెందిన బసిశెట్టి కుమారి, లోలుగు గ్రామానికి చెందిన వీవో జడ్డు లక్ష్మి కోశాధికారిగా, బాణాలకు చెందిన వీవో వెయ్యిల ఆదిలక్ష్మి కార్యదర్శిగా కొంచాడ గ్రామానికి చెందిన ముగడ మంగమ్మ సంయుక్త కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంఎంఎస్ అధ్యక్షురాలు పైడి అరుణ మాట్లాడుతూ ఎంఎల్సి కూన రవికుమార్ సహకారంతో మండలంలో డ్వాక్రా సంఘాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గతంలో సుమారు 13 ఏళ్ళు మండలానికి ఎంఎంఎస్. కార్యవర్గాలు లేకపోవడం విశేషం. ఎన్నికైన వారిని ఏపిఎం శ్యామలరావు. వెలుగు సిబ్బం ది అభినందించారు.

ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలి

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న

విశాలాంధ్ర - పొందూరు : ఉపాధ్యాయ ఉద్యోగులకు న్యాయ బద్దంగా రావాల్సిన బకాయిలు తక్షణమే చెల్లించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న డిమాండ్ చేశారు. పొందూరు మండలంలోని లైదాం, కొంచాడ, బురిడి కంచరాం, తాణేం, లోలుగు, తండ్యాం మలకాం తదితర పాఠశాలల్లో పర్యటించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాణేం పాఠశాలలో ఉపాధ్యాయుల నుద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక 100 రోజులు గడిచినా కూడా ఉద్యోగుల ఐఆర్ గురించి గానీ, పిఆర్సీ ఏర్పాటు విషయంలో గానీ 117 జీఓ రద్దుపైనా ఎటువంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న విద్యా విధానాలనే కొనసాగిస్తూ ప్రభుత్వ విద్యను దూరం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గత మూడు సంవత్సరాలుగా గ్రాంటులు లేక కనీసం కరెంటు బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల సముదాయ సమావేశాలు, సెల్ఫ్ ఎస్సెస్ మెంట్ పరీక్షలు ఏడు రోజుల పాటు నిర్వహించడం, విద్యార్థులకు ఉపయోగం లేని అనవసర కార్యక్రమాలను పాఠశాలల్లో అమలు చేస్తూ బోధన తరగతులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పలు ఆన్లైన్ పనులకు వినియోగిస్తున్న ల్యాప్ టాప్ లను లాగేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు తమ్మినైన మురళి మోహన్ రావు, పొందూరు మండల ప్రధానకార్యదర్శి గురుగుబెల్లి భాస్కరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గండెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - పలాస : క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఎస్.ఎఫ్.క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎంఇవో శ్రీనివాసరావు అన్నారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పలాస నియోజకవర్గం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ బాలబాలికల క్రీడాకారుల ఎంపిక ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులున్నారని, వారందర్ని ఈ పోటీల ఎంపిక ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు వారి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.దాసరధి, నియోజకవర్గ సమన్వయకర్త పి.తవిటయ్య, టి.చిట్టిబాబు, పిఇటిలు సి.హెచ్.పద్మలోచన, ఎస్.రామారావు, ఎస్.చంద్రశేఖర్, న్యాయనిర్ణేతలుగా బి.శంకరరావు, జి.లోకేశ్వరరావు, జె.నారాయణ, హరినాద్, గీత, రమ్య, విజయ్, డి.సంతోష్, రోజా వ్యవహరించారు.

న్యాయం చేయాలి జిల్లా ఎస్పీకు 16 వినతులు

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం క్రిష్టపురం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ బూర్లె క్రిష్ణవేణి తనపై అదే గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన నాయ కులు దాడి చేశారని, ఎప్పటి కప్పుడు గొడవులకు దిగుతు న్నారని, తనకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డికు ఫిర్యాదు చేశారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, ఆశా వర్కర్ క్రిష్ణవేణి తనపై ఉద్దేశ పూర్వకంగానే దాడి చేశారని, గతంలో కూడా ఇటువంటి ఘటనలు ఎదుర్కొన్నామని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికీ గతంలో జరిగిన దాడితో పాటు ఇటీవల జరిగిన దాడిపై కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి నిర్వహించి కార్యక్రమంలో 16 ఫిర్యాదులు రాగా సివిల్‌కు సంబంధించి 5, మిస్సింగ్ 1, పాత కేసులు 3, ఇతర సమస్యలపై 4 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.

సంక్షోభంలో సంక్షేమం అందించిన టీడీపీ!

ఇది మంచి ప్రభుత్వంలో ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్న, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసి, మొదటి వంద రోజుల్లోనే ప్రజా సమస్యలను పరిష్కరించి, ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత నిరూపించుకుందని, నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని కోమర్తి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటిన అనంతరం ఎమ్మెల్యే, రమణమూర్తి సమావేశంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కోమర్తి పంచాయతీ మాజీ సర్పంచ్, శిమ్మ జగన్నాథం ఎమ్మెల్యే, రమణమూర్తికి శాలువా కప్పి, ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, బలగ ప్రవీణ్ కుమార్, టిడిపి ప్రతినిధులు, కింజరాపు సూర్యనారాయణ, ముద్దాడ అప్పలనాయుడు, శిమ్మ చంద్రశేఖర్, పూతి రమణ, అడపా చంద్రశేఖర్, ఊన్న వెంకటేశ్వరరావు గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, శిమ్మ లక్ష్మణరావు, వంజల రామరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర - జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖి గ్రామంలో గత పది రోజులుగా నిర్వహించిన గణేష్ నిమగ్న కార్యక్రమాన్ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పెద్దలు, విద్యార్థులు ఎంతో ఆనందంగా రాత్రి 12 గంటల సమయం వరకు వీధిలో ఆటపాటలు ప్రదర్శించి ఎంతో ఆనందంగా నిమ్మజ్జ కార్యక్రమాన్ని చేపట్టారు.

తలప్రోలులో పీఎంశ్రీ స్కూల్స్ బూట్ క్యాంపులో పాల్గొన్న జీహెచ్ఎస్, టీచర్, స్టూడెంట్

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, ఎస్. సాయి శ్రీనివాస్ శర్మ, పదవ తరగతి చదువుతున్న తోట. హర్షవర్ధన్ రాందేవ్ విజయవాడ వద్ద తలప్రోలులో రెండు రోజులు పాటు పీఎం శ్రీ స్కూల్స్‌కు చెందిన బూట్ క్యాంప్ లో పాల్గొన్నారు. ఈనెల 18, 19వ తేదీల్లో తలప్రోల్లో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర మానవ వనరుల శాఖ, ఏఐ సిటీఈ, సమగ్ర శిక్షణ, ఎస్పైఈఎంఏటీ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రంలోని 100 పీఎం శ్రీ స్కూల్సు ఎంపికైన ఉపాధ్యాయులు, విద్యార్థులు మొత్తం 200 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు భవిష్యత్తులో ఉత్తమ ఆవిష్కర్తలుగా, వ్యవస్థాపకులుగా మారడానికి అవసరమైన నైపుణ్యాలను ప్రేరేపించుట. అలాగే స్టార్టప్ల కోసం, ఫండింగ్ అవకాశాలపై తరగతుల సామాజిక, వ్యక్తిగత అవసరాలపై వివిధ అంశాలపై ప్రాజెక్టులను చేపట్టడం, బృందాలుగా ఏర్పడి, వివిధ రంగాల్లో ఆవిష్కరణలు చేయడం, ఉత్పత్తితోపాటు సమాజంలో వాటిని ప్రయోజనకరంగా పంపిణీ చేయటం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ రెండు రోజుల శిక్షణలో పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, సాయి శ్రీనివాస్ శర్మ, 10వ తరగతి విద్యార్థి, హర్షవర్ధన్ రాందేవ్ పలు ప్రాజెక్టులపై పవర్ ప్రజెంటేషన్ చేశారు. అనంతరం రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, ప్రతిభ చూపిన సాయి శ్రీనివాస్ శర్మకు, హర్షవర్ధన్ రాందేవ్‌కు అభినందించి, ధ్రువపత్రాలు, మెమొంటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పైఈఎం ఈటీ, డైరెక్టర్, మస్తానయ్య, ఏఐసీటీఈ మేనేజర్, డాక్టర్ ఐ. ఎస్. భీమా, వాద్వానీ ఫౌండేషన్ మోడల్ ఆఫీసర్స్, గౌరీ గోపీనాథ్, డాక్టర్. దృష్ట, యోగేష్ వాద్వాన్, ఉషా రామ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, జీవిఎస్ఆర్కే రాజు, డైరెక్టర్, పరబ్రహ్మం పాల్గొన్నారు. రెండు రోజుల శిక్షణలో ప్రతిభ చూపిన, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, సాయి శ్రీనివాస్ శర్మ కు, విద్యార్థి, హర్షవర్ధన్ రాందేవ్ కు పాఠశాలకు చెందిన హెచ్ఎం, వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రంలో జలుమూరు కెవిఎన్ ప్రభుతోన్నత పాలకుల హైస్కూల్లో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి వేణు గోపాల్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థిచే ప్రతిజ్ఞను చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి సంక్షేమ మరియు విద్యా సహాయకులు సంక్షేమ విద్యా సహాయకులు రాజకుమార్, ఉపాధ్యాయుల శ్రీదేవి, ఉజ్వల నేలవేణి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు తెలిపారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఇచ్ఛాపురం
ఐ.ఏ 36/2024 ఐ.ఏ 38/2024
ఐ.ఏ 151/2024 ఓ.ఎస్ నెం : 12/2017

దూపాన చింతామణీ @ చింతామణీ రెడ్డి
---- వాది
మరియు
దుబ్బా దులవయ్య మరియు 16 మంది ఇతరులు
---- ప్రతివాదులు

టు :
R12/D12
తిప్పాన దుదిష్టి
S/o టి.వెంకయ్య, వయస్సు సుమారు 42 సంగలు, వృత్తి-వ్యవసాయం,
మెయిన్ వీధి, బిర్లంగి గ్రామం, ఇచ్ఛాపురం మండలం,శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

వాది దాఖలు చేసుకున్న దావా **ఓ.ఎస్ నెం:12/2017**లో ప్రతివాది వారసులుగా మిమ్ములను చేర్చు నిమిత్తం సెక్షన్ 5 లిమిటేషన్ యాక్టు ప్రకారం డిలే కండోన్ కోరుతు **ఐ.ఏ 36/2024,** మరియు వారసులుగా జత చేయుటకు **ఐ.ఏ 38/2024,** అబెట్‌మెంట్ సెటసైడ్‌కు **ఐ.ఏ 151/2024** దాఖలు చేయగా, శ్రీయుత కోర్టు వారు మీకు నోటీసులు ఆర్డరు చేసినారు. అందు 12వ ప్రతివాదిగా ఉన్న మీ ఆక్షేపణలు తెలుపు నిమిత్తం పలుమార్లు మీకు కోర్టు వారు అవకాశం కల్పించి పంపబడిన నోటీసులు వాపసు అయినందున, మరలా తే.25.09.2024ది నాటికి మీ ఆక్షేపణలు తెలుపుకునే అవకాశం కల్పిస్తూ శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు జారీ అయినందున ఆర్డర్ 5 రూల్ 20 సి.పి.సి క్రింద ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయడమైనది.

కావున ఇందు నోటీసు మూలంగా మీకు తెలియజేయునది ఏమనగా తే.25.09.2024 దిన ఉదయం 10-30 గంటల సరికి గౌ॥ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఇచ్ఛాపురం నందు ఖుద్దున గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీ వాదనలు దఖలు పర్చు కోవచ్చు. లేని యెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.

// పై ఆర్డరు //

తే. 18.09.2024ది
ఇచ్ఛాపురం

ఎస్. విశ్వనాథ్
ఎస్.వి.ఎస్ రంగారావు
వాది తరపు న్యాయవాదులు
ఇచ్ఛాపురం

సారవకోట కూరాకల వీధిలో 12 వేలకు లడ్డూ వేలం పాట

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట కూరాకలి వీధిలో నెలకొన్న వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాటను అదే వేదిక చెందిన రౌతు గీతా శ్రీనివాసరావు దంపతులు 12 వేల రూపాయలకు పాడి అంకితం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని నిమజ్జనానికి భక్తులు కోలాహలం మధ్య ఘనంగా ఊరేగింపుగా వెళ్లి రాత్రి నిమజ్జనం చేపట్టారు. పురోహితులు మాగుదూరి సురేష్ శాస్త్రి పూజలు అనంతరం ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జిల్లాకు ఎయిర్ పోర్ట్ తీసుకొస్తాము

- వంద రోజుల్లో రాష్ట్రానికి స్వేచ్ఛ,స్వాతంత్రం వచ్చాయి - సీఎం పక్కన బాబాయ్.. పీఎం పక్కన నేను - హామీలన్నీ నెరవేరుస్తాం..

- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజారపు అచ్చం నాయుడు

విశాలాంధ్ర - కవిటి : కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన నేపథ్యంలో ఇచ్చాపురం నియోజకవర్గం లోని కవిటి మండలం రాజపురం గ్రామంలో " ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఏవైతే హామీలను ఇచ్చామో.. వాటన్నింటినీ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఏమి సాధించారని కొందరు విమర్శిస్తున్నారు. ఈ వంద రోజుల్లో రాష్ట్రంలో ప్రజలకు, అధికారులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాయని వారి విమర్శలను తిప్పి కొట్టారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా అవకాశం లభించడం వల్ల జిల్లాలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచన ఉన్నట్టు వెల్లడించారు. ఈ మేరకు బాబాయ్ అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి టెక్కలి, పలాస, ఇచ్చాపురం పరిసర ప్రాంతాలలో భూమిని గుర్తించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తామన్నారు. పోర్టు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని, తద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. భోగాపురం విమానాశ్రయం ద్వారా విజయనగరం, శ్రీకాకుళం జిల్లా నిరుద్యోగులకు అవకాశాలను కల్పిస్తామని చెప్పారు.

- యువ నాయకత్వం... అధికారం కలిస్తే అభివృద్ధి
- గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైంది
- 14 లక్షల కోట్ల అప్పులో అభివృద్ధి లేదు
- ప్రభుత్వ కార్యాలయాలను తనఖా పెట్టారు
- దీపావళి నుంచి ఫ్రీ గ్యాస్ అందిస్తాం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

జిల్లాలో యువ నాయకులు, యువ అధికారులు ఉన్నారని ఉన్నారని, రాజకీయ, అధికార యంత్రాంగం కలిస్తే అభివృద్ధి కనిపిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి వందరోజుల పూర్తయిన సందర్భంగా కార్యక్రమం ఎక్కడ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి మాటకు జవాబుగా రాష్ట్రానికి, జిల్లాకు ఈశాన్యంగా ఉన్న ఇచ్ఛాపురం నియోజక వర్గంలో చేపడదామని ముఖ్యమంత్రి రాజపురం గ్రామాన్ని ఎంచుకున్నారు.వాతావరణం అనుకూలించక పోవడంతో ఆయన రాలేకపోయారు.గత ముఖ్యమంత్రి 14 లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చి నాలుగు లక్షల కోట్లు లబ్ధిదారులకు ఇచ్చి 10 లక్షల కోట్లను వెనకేసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలను చివరికి రాష్ట్ర సచివాలయం సహా అన్నీ తనఖా పెట్టారన్నారు. కేవలం బటన్ నొక్కడంతోనే రాష్ట్రాన్ని వెంటిలేటర్ పైకి తీసుకుపోయారని అన్నారు. ఏ శాఖ పైన సమీక్ష చేస్తున్నా అప్పులే కనిపిస్తున్నాయని, అయినా భయపడే ప్రసక్తి లేదని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. వంద రోజుల్లో పెంచిన పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహించామని గుర్తు చేశారు. రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకం కల్పిస్తామని తెలిపారు. వంశధార, బహుద నదులను అనుసంధానం చేసి ప్రాంతానికి సాగునీరు కల్పిస్తామని చెప్పారు. మైనర్ ఇరిగేషన్, జల్ జీవన్ మిషన్ మీద శాఖా పరమైన సమీక్షను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కొబ్బరి పార్క్ ఏర్పాటుకు ప్రయత్నాలు మొదలయ్యాయని వెల్లడించారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ చేపడతామని మహిళలకు చెప్పారు. నాలుగు రోజులు ఆలస్యమైనా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

- కోకోనట్ పార్క్ ఏర్పాటు చేస్తాం
- 15వ ఆర్థిక సంఘ నిధులు ఇచ్చాం.

నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల పాలనకు సంబంధించి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు ఎమ్మెల్యేలు అశోక్, శిరీష లతో కలిసి బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులను ఇస్తున్నామని చెప్పారు.ఉద్దానం ప్రాంతంలో ఎక్కడ చూసినా కొబ్బరి జీడి మామిడి కనిపిస్తున్నాయని, ఈ ప్రాంతం అభివృద్ధికి కోకోనట్ పార్క్ తో పాటు అనుబంధ పరిశ్రమలను తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని రాజపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో తెలిపారు.ఈ 100 రోజులో పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

- కూల్చివేతతో గత ప్రభుత్వం పాలన చేసింది.
- సంక్షేమంతో ఈ ప్రభుత్వం పాలన చేపట్టింది
- పలాస శాసనసభ్యులు గౌతు శిరీష

100 రోజుల ప్రభుత్వ పాలనలో భాగంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష మాట్లాడుతూ గత ప్రభుత్వం విధ్వంసంతో పాలను మొదలుపెడితే, ఈ ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెంచిన పింఛన్ డబ్బులను అందించి సంక్షేమ పాలనను చేపట్టిందన్నారు. మహిళామణులకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి అమలు చేస్తారని తెలిపారు.

కొబ్బరిని బతికించండి.. మైనర్ ఇరిగేషన్ చేపట్టాలి..

- మున్సిపాలిటీ తాగునీరు సమస్య పరిష్కరించాలి

కొబ్బరి ఉద్దానం రైతుల బతుకని, తమ బతుకును బాగు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా బెంతు ఒరియా సామాజిక వర్గం నేటివిటీ కోసం పడుతున్న ఇబ్బందులు పరిష్కారం కోసం ప్రతిపాదన చేశారు. ఇచ్చాపురం నియోజకవర్గం మేజర్ సాగునీటి ప్రాజెక్టు పూర్తయ్యేసరికి చాలా టైం పడుతుందని, ఇంతలోగా మైనర్ ఇరిగేషన్ను పూర్తి చేయాలని కోరారు. ఇచ్చాపురం మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. వంద రోజుల పాలనలో తమ ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో పలాస ఆర్డిఓ భరత్ నాయక్, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఏయూలో ఈసీసీఈ డిప్లమో కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో విద్యా విభాగంలో నిర్వ హిస్తున్న 6 నెలల కాల వ్యవధి గల ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ ఎడ్యుకేషన్ (ఈసీసీఈ) 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను వర్సిటీలోని విద్యా విభాగం నుంచి లేదా వర్సిటీ వెబ్సైట్ ద్వారా పొందవచ్చన్నారు. రూ.250 ల రిజిస్ట్రేషన్ ఫీజు ఆన్లైన్లో చెల్లించి, విద్యార్హత జిరాక్స్ పత్రాలతో వర్సిటీ విద్యావిభాగానికి దరఖాస్తులను అందజేయాలన్నారు. ఇతర వివరాలను వర్సిటీ వెబ్సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ బీఆర్ఏయూ డాట్ ఈడీయూ డాట్ ఇన్ లో పరిశీలించాలన్నారు.

ఉత్సాహంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర - టెక్కలి : మండల స్థాయి వాలీబాల్, గ్రిక్స్, ఎస్జిఎఫ్ బాలురు, బాలికల ఎంపికలు శుక్రవారం లింగాలవలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ సంపత్ రావు లక్ష్మీ రాఘవరావు, ఎక్స్ సర్పంచ్ సంపత్ రావు సుజాత, ప్రధాన ఉపాధ్యాయులు వైకుంఠరావు మండల విద్యాశాఖ అధికారి డి.తులసీరావు, డి.చిన్నారావు పాల్గొని ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. మండల స్థాయిలో అత్యున్నత ప్రతిభ చూపితే జిల్లా, రాష్ట్రస్థాయి వరకు వెళ్తారని క్రీడాకారులకు తెలిపారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ బి నారాయణ రావు మాట్లాడుతూ శుక్రవారం నిర్వహించిన వాలీబాల్ పోటీలలో వండర్ 14 17 బాలురు బాలికల వారీగా ఎస్ జి ఎఫ్ సెలక్షన్ టీంను ఎంపిక చేశారు. గ్రిక్స్ పోటీలలో విజేతులుగా అండర్ 17 సీనియర్ బాలికలు జి టి డబ్ల్యూజిఏహెచ్ఎస్ భీంపురం ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిపల్లి ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. అండర్ 17 బాలురు డబ్ల్యూజిఏహెచ్ఎస్ టెక్కలి ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకు పెల్లి విద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. అండర్ 14 జూనియర్ బాలురు డబ్ల్యూజిఏహెచ్ఎస్ టెక్కలి ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగ్ పల్లి ద్వితీయ స్థానం సాధించి విజయేతులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీలత, కమిటీ చైర్మన్ శరత్ బాబు, శ్రీరామ్ మూర్తి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు మండల ఇన్చార్జ్ కేకే రామిరెడ్డి, ఎల్ నీలకంఠేశ్వరరావు, కే.రఘునాథరావు, ఆదిశేషు, సూర్యకాంతం, జగ్గమ్మ, లక్ష్మణరావు, వెంకటరమణ, శ్యామలరావు, రీతి సోనా, ఢిల్లేశ్వరి, దివ్యవాణి, నీలయ్య, జగదీష్, రమేష్, ఇంద్రాణి మీనాక్షి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలతో మోసం చేశారు : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర - మెలియపుట్టి : గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో చెప్పిన మాటలకు చేసిన పనులకు పొంతన లేకుండా మాయమాటలతో ప్రజలకు మోసం చేశారని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా పాతపట్నం నియోజవర్గం మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందొంచగలిగే సామర్థ్యం, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారన్నారు. ఇంటింటికి వెళ్లి వంద రోజులలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. దీంట్లో భాగంగానే మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తుందని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం జరిగిందన్నారు. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి 4 వేలు ఇవ్వడం జరుగు తుందన్నారు. రాష్ట్రంలో 65.18 లక్షల మందికి 4,408 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు 1452 కోట్లు ఇచ్చి పంచాయతీలో గ్రామాభివృద్ధికి, పరిశుభ్రతకు చేయూతనిచ్చేమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రత్యేక అధికారి లింగాల వెంకట మధుబాబు, ఎంపీడీవో చంద్రకుమారి, తహసిల్దార్ హనుమంతరావు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అప్పులు బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - నందిగాం : మండలం రతజన బొడ్డపాడు గ్రామ పంచాయతీ బిల్లుకుల గ్రామానికి చెందిన మొగులుపాటి శంకర్రావు 37 అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యకి పాల్పడ్డారు. ఎస్సై షేక్ మహమ్మద్ అలీ తెలిపిన వివరాలను ఇలా ఉన్నాయి. శంకర్రావు రదజనబొడ్డపాడు గ్రామ సచివాలయంలో అసిస్టెంట్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవలే కొత్త ఇంటిని కూడా నిర్మాణం చేపట్టారు. మృతుని తన కుమార్తె గతంలో మృతి చెందింది. ఇల్లు కట్టడంతో అప్పులు ఎక్కువగా అయ్యాయి. తనకు వచ్చే జీతంతో అప్పులు తీర్చలేనని మనస్థాపం చెంది శుక్రవారం ఉదయం తన కుమారుడు పార్థసారథి టీవీ చూస్తుండగా భార్య అనూష బట్టలు ఉతకడానికి బయటికి వెళ్లే సమయంలో వంట గదిలో సీలింగ్ ఫ్యాన్ హుక్కుకు తాడు కట్టి ఉరివేసుకున్నారు. ఇది గమనించిన కుమారుడు కేకలు వేయడంతో గ్రామస్తులు చేరుకొని టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం : ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన నేపథ్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రజలు మెచ్చినపాలన అందించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం వంద రోజులు పాలనపై మెట్టక్కి వలస, వెంకయ్యపేట ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఏవైతే హామీలను ఇచ్చా మో వాటన్నింటినీ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఏమి సాధించారని కొందరు విమర్శి స్తున్నారు. ఈ వంద రోజుల్లో రాష్ట్రంలో ప్రజలకు, అధికారులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాయని వారి విమర్శలను తిప్పికొట్టారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్నికి సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కల తొడిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి వెజినరీ అని అన్నారు. పరిశ్రమలను తీసుకు వచ్చి నిరుద్యోగ సమస్య లేకుం డా చంద్రబాబు నేతృత్వంలో చర్యలు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైంది. 14 లక్షల కోట్ల అప్పు లో అభివృద్ధి లేదు అని ప్రభుత్వ కార్యాలయాలను తనఖా పెట్టారు అని విమర్శించారు. దీపావళి నుంచి ఫ్రీ గ్యాస్ అందిస్తామని అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్థానిక మహిళలు తాగునీరు కొత్త రేషన్ కార్డులు ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న సమస్య లు ఎమ్మెల్యేకు వివరించారు. అధికారులతో సంప్రదించి తక్షణమే సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

అన్న క్యాంటీన్ ప్రారంభం : ప్రభుత్వం వందరోజుల పాలను పూర్తి చేసుకున్న సందర్భంలో ఆమదాలవలసలో అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల గత పాలకులు పేదవాడికి పట్టెడం పెట్టకుండా నిరాదరణకు గురి చేశారని విమర్శించారు. అన్న ఎన్టీ రామారావు స్ఫూర్తితో ప్రతి పేదవారికి ఐదు రూపాయలకే కడుపు నిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు ఇప్పుడు మూడు పూట్ల ఆహారాన్ని అందిస్తే అన్నారు. పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు గొంతెత్తి చాటడంతో ప్రతిపక్షాలకు మింగు డు పడక చౌక బారు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ముమ్మందు ప్రజల ఆకాంక్షలకు అవసరాలకు అనుకూలంగా కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయ కత్వంలో పని చేస్తుందని స్పష్టం చేశారు. ఆయనతోపాటు తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని విద్యాసాగర్, పీరుకట్ల విశ్వ ప్రసాద్, ఆనెపు రామకృష్ణ, సివ్వాల సూర్యం, డిల్లేశ్వరరావు, గోవిందరావు పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను సాధించాలి

విశ్వ జ్యోతి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



విశాలాంధ్ర - టెక్కలి : విద్యార్థులు ఉన్నత శిఖరాలను సాధించాలని ఎస్వీఆర్కె కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలో స్థానిక విశ్వజ్యోతి డిగ్రీ కళాశాలలో చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు (ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వీఆర్కే కరస్పాండెంట్ ఉమామహేశ్వర, విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల పినకాన జోగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను సాధించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటర్మీడియట్ విద్యా చాలా ముఖ్యమైనదని విద్యార్థులు కష్టపడి చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, నాటకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కలు గాయపరిచిన ఆవు మృతి..రోధిస్తున్న రైతు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస పురపాలక సంఘం పరిధి 22వ వార్డు లక్ష్ముడిపేట గ్రామానికి చెందిన పైడి హరి నారాయణ కు చెందిన ఆవు ఇటీవల కుక్కల దాడిలో మృతి చెందింది. రెండు రోజుల క్రితం కుక్కలు ఉమ్మడి గా వచ్చి సూడి ఆవును గాయపరిచాయి. కుక్కలు గాయపరిచిన విషయాన్ని రైతు హరి నారాయణ తెలుసుకోలేదు. మేత సక్రమంగా మేయడం లేదని పశు వైద్యాధికారుల నుంచి కొన్ని మందులను తెచ్చి ఆవుకు తినిపించారు. గురువారం రాత్రి మరల అదే సమయానికి కుక్కల రావడంతో రైతు గమనించి పరిశీలించగా శరీరంపై కుక్క ఘాట్లు ఉన్నాయి. ఉదయాన్నే వైద్యాధికారిని సంప్రదించాలని ప్రయత్నించే సమయానికి ఆవు మృతి చెందింది. అలాగే గొర్రెలను పెంచుతున్న కొమనాపల్లి సన్యాసిరావు ఇటీవల ఇటువంటి పరిస్థితులు ఎదుర్కొన్నానని వివరించారు. మూకుమ్మడిగా కుక్కలు వచ్చి గొర్రెలను పశువులను గాయపరిచేందుకు యత్నిస్తున్నాయని తెలిపారు. ఇటీవలే ఆవు లేగ దూడను ప్రసవించిందని అవు ను దూడను ఒక దగ్గరే ఉంచి శుభ్రం చేస్తున్న తరుణంలో కుక్కలు దూడను లాగేందుకు ప్రయత్నించాయని ఆ ప్రయత్నంలో పక్కనే ఉన్న నీటి కాయను లాక్కొని వెళ్లిపోయాయని సన్యాసిరావు తెలిపారు. మున్సిపల్ అధికారులు కుక్కలను రికట్టేందుకు చర్యలు చేపట్టాలని వాపోయారు. ఎంతో విలువైన తన ఆవు కుక్కలు గాయపరచడంతో మృతి చెందిందని నారాయణ రోదించారు. పాల వ్యాపారంతో జీవనం సాగిస్తున్నానని మధ్యలో ఆవు మృతి చెందడంతో తన ఆశలు చెదిరిపోయాయని ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ అధికారులు విచ్చలవిడిగా వీర విహారం చేస్తున్న కుక్కలను నిరోధించడంలో చర్యలు తీసుకోవాల్సి ఉంది.

మంచినీటి బావికి చప్ట నిర్మించాలి

విశాలాంధ్ర - నందిగాం : మండలం సైలాడ పంచాయతీ బంజీర్ పేట గ్రామంలో గల మంచినీటి బావి చుట్టూ చప్టా నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సుమారు 70 ఇల్లున్నా ఆ గ్రామంలో ఎనిమిది వందల మంది నివసిస్తున్నారు. వీరందరికీ తాగేందుకు స్నానాలు చేసేందుకు ఆ ఒక్క బావి దిక్కు.గత కొన్నాళ్లుగా బావి చుట్టూ పాడవటంతో ప్రజలు వాడుతున్న నీరు తిరిగి రంధ్రాల ద్వారా బావిలోకి చేరడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. బావి చుట్టూ చప్ట కొత్తగా నిర్మించాలని అధికారులను కోరిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నందిగామ మండలం ఈఓపిఆర్డి.రాజు, సైలాడ కార్యదర్శి రవి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో బావి చుట్టూ నిర్మాణం చేపడుతున్న హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

సక్రమంగా పౌష్టికాహారం అందజేయాలి

విశాలాంధ్ర - నందిగాం : పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని టెక్కలి ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు శారదాబాయి అన్నారు. మండలం కవిటి అగ్రహారం గ్రామంలో జరిగిన నందిగాం టు సెక్టార్ పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బొమ్మాళి గున్నయ్య, బంగారు బారికయ్య, రోనగల సన్యాసి, బద్రి బాలరాజు, సుధారాణి, రమణమ్మ, నేలవేణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల తప్పనిసరిగా చెల్లించాలి

విశాలాంధ్ర - టెక్కలి : మేజర్ పంచాయతీ పరిధిలో ఇంటి పన్నుల వసూలుకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకి వెళ్లనున్నట్లు మేజర్ పంచాయతీ ఈవో కే వివి జగన్నాథం తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇంటి పన్నుల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా స్థానిక వీధులలో ఆటో ద్వారా ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. ఇంటి పన్నులు తప్పనిసరిగా చెల్లించాలని, లేనిచో నోటీసులు జారీ చేస్తామని అన్నారు. పంచాయతీ ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

విజయాదిత్య పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : విజయాదిత్య పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం కవిటి మండలం రాజపురంలో నిర్వహించిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమం అనంతరం శ్రీకాకుళం హైవేలో ఉన్న విజయాదిత్య పార్క్‌ను సందర్శించారు. పార్క్ మొత్తం పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. ఆర్ఎఫ్ పి పనులు పూర్తి చేయాలని జిల్లా పర్యాటక అధికారికి ఆదేశించారు. రెండు రోజుల్లో గ్రీన్ కార్పొరేషన్ పార్కు ను పూర్తిగా శుభ్రపరచాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛతా సేవా ర్యాలీలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా ప్రారంభించిన స్వచ్ఛతా సేవా ర్యాలీలు శుక్రవారం జరిగాయి. బొంతలకోడూరు గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కలిసి మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పొన్నాడలో మొక్కలు నాటారు. ఆర్జీయూకేటీ శ్రీకాకుళం కాం ప్లెక్స్ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేలా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

ఐటీఐలో మిగులు సీట్ల భర్తీకి నాలుగో విడత కౌన్సెలింగ్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : జిల్లాలోని 3 ప్రభుత్వ, 20 ప్రైవేటు ఐటీఐల్లో మూడు విడతల కౌన్సెలింగ్లో భర్తీకాగా మిగిలిన సీట్ల భర్తీకి నాలుగో విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైనట్టు జిల్లా అడ్మిషన్ల కన్వీనర్, ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకరరావు శ క్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోగా ఐటీఐ డాట్ ఏపీ జీవోవీ డాట్ ఇన్ వెబ్సైట్లో దరఖాస్తు చేయాలన్నారు. ఏ ఐటీఐలో చేరాలనుకుంటున్నారో పేర్కొని రిజిస్ట్రేషన్ ఫారంను డౌన్లోడ్ చేస కోవాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లను ఈ నెల 27వ తేదీలోగా సమీపంలోని ఏదైనా ప్రభుత్వ ఐటీఐలో పరిశీలన పూర్తిచేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఐటీఐల్లో ఈ నెల 28న, ప్రైవేటు ఐటీఐల్లో 30న కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. ఏ కళాశాలలో చేరేందుకు దరఖాస్తు చేశారో అదే కళాశాలలో నిర్దేశించిన తేదీల్లో ఉదయం 9 గంటలకు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు.

ఉపాధ్యాయుడుపై విచారణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎచ్చెర్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడుపై వచ్చిన ఫిర్యాదుపై డిప్యూటీ డీఈవో ఆర్.విజయకుమారి, శ్రీకాకుళం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు వాగ్దేవి శుక్రవారం విచారణ చేపట్టారు.

ఈ పాఠశాలకు చెందిన 8,9 తరగతుల్లో చదువుతున్న కొంతమంది విద్యార్థులు ఫిర్యాదు చేసిన మేరకు వారి తల్లిదండ్రుల నుంచి వ్యక్తిగతంగా, రాతపూర్వకంగా వివరణ తీసుకున్నారు. గణిత ఉపాధ్యాయునిపై ఒక్కరు మాత్రమే ఫిర్యాదు చేయగా, మిగిలిన వారు ఆ ఫిర్యాదుతో ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో తరగతులు సక్రమంగా జరగడంలేదని, మధ్యాహ్న భోజనం నాణ్యతలేదని, సిలబస్ సకాలంలో పూర్తికాకుండానే పరీక్షలు నిర్వహిస్తున్నారని, మరుగుదొడ్ల నిర్వహణ అంతంతమాత్రమేనని, పాఠశాల హెచ్ఎంకు ఉపాధ్యాయుల సహకారం సరిగాలేదని పలువురు తల్లిదండ్రులు డిప్యూటీ డీఈవోకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల రాతపూర్వకంగా ఇచ్చిన వివరాల మేరకు ఓ నివేదికను తయారుచేసి డీఈవోకు అందజేస్తావ ఉన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీరాములు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్యకరం : ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ సేవా కార్యక్రమాన్ని సారవకోట మండలం గుమ్మ పాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. పై పర్యవేక్షించి అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక చెట్టు నీడ వల్ల ఎన్ని జీవరాసులో ఆరోగ్యంగా ఆనందంగా కాలం గడుపుతాయని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరి చేత మొక్క నాటించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర అధికార పార్టీ బీసీ సెల్ కన్వీనర్ ధర్మాన తేజ్ కుమార్, జనసేన నర్సన్నపేట ఇంచార్జ్ బలగ ప్రవీణ్, సర్పంచ్ నాగరాజు, పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, ఎంపీటీసీ ఫంగ అప్పారావు, దాము హరి, భద్ర లక్ష్మీనారాయణ, సీనియర్ టిడిపి లీడర్ సురవరపు తిరుపతిరావు, ఆ పార్టీ నేతలు శిమ్మ రామకృష్ణ, తాసిల్దార్ కే జయలక్ష్మి, మండల అభివృద్ధి అధికారి రాంబాబు, మండల విద్యాశాఖ అధికారి మధు, వెంకటరమణ పలువురు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం : ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం ఉంటుందని స్థానిక శాసనసభ్యుడు నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలం కుప్పిలి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఎస్ఎఫ్, గ్రిగ్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలన్నారు. చదువుతో పాటు క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తిచూపాలన్నారు. మండల స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కారు పున్నయ్య, తహసీల్దార్ సింహాచలం, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి విశ్వక్సేన్, మండల టీడీపీ అధ్యక్షుడు బెందు వ ల్లేశ్వరరావు, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్ధనరెడ్డి, మాజీ సర్పంచ్ అలుపన నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం నువాగడ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో క్రీడల్లో రాణిస్తున్న అనేక మంది విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు తమ సొంత నిధులు వెచ్చించి క్రీడా దుస్తులను అందజేశారు. నవంబర్‌లో పదవీ విరమణ చేయబోతున్న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు టొంకొధర దొళాయి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చంద్రమణి గొమాంగో విద్యార్థులకు అవసరమైన క్రీడా దుస్తులు కోసం 20వేల రూపాయలను ఖర్చు చేశారు. ఈ దుస్తులను ప్రధానోపాధ్యాయుడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత దుర్గాప్రసాద్ పాడి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. దాతలైన ఇరువురు ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

'మంచి ప్రభుత్వా'నికి తోడుగా ఉండండి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వములో నడుస్తున్న ప్రభుత్వం ప్రతీ అంశంలో ఆచి తూచి అడుగులు వేస్తుందని 16వ వార్డ్ ఇన్ ఛార్జ్ జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ పాత్రో అన్నారు. శుక్రవారం సచివాలయం అడ్మిన్ ప్రియాంక, ఇతర కార్యదర్శులు స్వాతి,యర్రమ్మ, గీతరాణి, వినోద్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు లక్ష్మణ్ రవి, దిలీప్ కుమార్ సాహు తదితరులతో కలిసి వార్డు పరిధిలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ నెలా ఎన్టీఆర్ సామాజిక పింఛను బట్వాడా క్రమంతప్పకుండా అవసరం మేరకు ఒక్కరోజు ముందుగా కూడా అందివ్వడం జరుగుతుందని, త్వరలోనే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందివ్వనున్నారని, ఇప్పటికే డి.ఎస్.సి కి ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రజలకు వివరించారు. 21వ వార్డులో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు అందించారు.

ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెద్దఎత్తు న హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకుని మంత్రులతో కేడర్ తో సమీక్షలు చేస్తున్న ముఖ్యమంత్రి ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించకపోవడం తమకు విస్మయం కలుగుతోందని ముందు గా ఉపాధ్యాయ సంఘాలతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి యస్.శ్రీనివాస్ అన్నారు. ఆ యన ఎస్టీయు జిల్లా సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెట్టూరును సందర్శించారు. మెట్టూరు ఉన్నత పాఠశాల నందు జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. మూడేళ్లుగా పాఠశాల గ్రాంటు విడుదల చేయలేదని సుద్దముక్కలు కొనడానికి కూడా నగదు చెల్లించలేని స్థితిలో ఈ ప్రభుత్వాలు ఉన్నాయని ప్రశ్నించే. పాఠశాల స్వీపర్లకు నాలుగు నెలలుగా జీతాలు విడుదల చేయకపోవడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. ఇప్పటికే ఆన్లైన్ డాటా ఎంట్రీలతో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పూర్తిగా పర్యవేక్షణ చేయలేక సతమతమవుతుంటే కొత్తగా ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ కూడా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అప్పచెప్పే కార్యాచరణ రాష్ట్ర విద్యాశాఖ అధికారుల వింత వైఖరికి నిదర్శనం అని ఆయన వాపోయారు. జిల్లా అధ్యక్షులు యస్.వి.రమణ మూర్తి మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులు ఏమాధ్యమంలో పరీక్షలు రాయాలో నేటికీ స్పష్టత ఇవ్వకపోవడం చూస్తుంటే అసలు రాష్ట్ర విద్యాశాఖాధికారులు ఏం చేస్తున్నారని 98రోల్ కంటే తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయు లను నియమించాలని, ఐదు వందల రోల్ పైబడిన ఉన్నత పాఠశాలలో గ్రేడ్1 ప్రధానోపాధ్యాయులు పోస్టును మంజూరు చేయాలని హైస్కూల్ ప్లస్ పాఠశాల లో శాశ్వత ప్రాతిపదికన పీజీటిలను నియమించాలని ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపచేయాలని అన్నారు. ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని కేజీబివి ఉపాధ్యాయినిలకు టైం స్కేల్ వర్తింపచేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగులకు న్యాయంగా రావలిసిన పెండింగ్ బకాయిలు, మెరుగైన ఐఆర్ లపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమా వేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పి. రామ కృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూసి లక్ష్మీ నరసింహం, మండల నాయుకులు రమణ, అప్పలస్వామి, పోలినాయుడు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెక్నాలజీతోనే మనిషి జీవితం అభివృద్ధి!

ఎల్విఆర్ లో మిషన్ లెర్నింగ్ పై అవగాహన

విశాలాంధ్ర - నరసన్నపేట : భవిష్యత్తులో టెక్నాలజీతోనే మనిషి జీవితం అభివృద్ధి చెందుతుందని ప్రముఖ విద్యావేత్త, పీహెచ్డీ ఫెలోషిప్ పొందిన ఆరవెల్లి ప్రదీప్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మిషన్ లెర్నింగ్, ఆండ్రాయిడ్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఏదో ఒక టెక్నాలజీపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, లేనిపక్షంలో మనిషి జీవితం ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాద్‌రావు, జీ.వి.జగన్నాథం, కంప్యూటర్ అధ్యాపకులు, ఎన్.ప్రభాకర్ రావు, పి.మోహన్ రావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు తులసీదాస్ 30వ వర్ధంతి

విశాలాంధ్ర - మందస : మందసలో శనివారం దివంగత నేత మాజీ మంత్రి మజ్జి తులసీదాస్ 30వ వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మజ్జి తులసీదాస్ అభిమానులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. తులసీదాస్ సోంపేట మండలం పాత్రపురం గ్రామంలో 1928 సెప్టెంబరు 13న జన్మించారని, ఆంధ్రా యూనివర్శిటీలో లా చదువుకొని అనంతరం 1960లో కాంగ్రెస్ పార్టీలో చేరి అనేక పదువులు చేపట్టారని తెలిపారు.

మనమంచి ప్రభుత్వం

విశాలాంధ్ర - పలాస : మండలం 16 సచివాలయ పరిధిలో శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అల్లుకోల పంచాయతీ ఎంపిడివో ఎన్.రమేష్ నాయుడు, పంచాయతీ విస్తర్ణాధికారి మెట్ట వైకుంఠ రావు పాల్గొని ఇంటింటికి మన మంచి ప్రభుత్వం కార్యక్రమం స్టిక్స్, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో తీర ప్రాంతం కలుషితం

విశాలాంధ్ర - కవిటి : సముద్ర తీర ప్రాంతంలో పర్యాటకుల సందడి పెరిగి వారు విడిచి పెట్టిన ప్లాస్టిక్, కవర్లు, సీసాలు, ఇతర వ్యర్థాలు ఆటు పోటులతో సముద్రంలోకి చేరుతున్నాయని వాటి ద్వారా చేపలు, రొయ్యలు, పీతలు, తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయని, వాటిని నివారించాల్సిన అవసరం ఉందని మత్స్యకార సంక్షేమ సమితి అధ్యక్షులు మాగుపల్లి పొట్టివాడు, ప్రధాన కార్యదర్శి సూర్పి లచ్చయ్య అన్నారు. శుక్రవారం ఇచ్ఛాపురం మండలం డొంకూరు నుండి కవిటి మండలం ఇద్దివానిపాలెం వరకు ఆయా గ్రామాలల్లో సముద్ర వ్యర్థాలపై జాగ్రత్తలు తీసుకునేందుకు కమిటీలు వేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు కర్రీ లచ్చయ్య, సీహెచ్ గురుమూర్తి, దేవరాజు, కె, డిల్లీరావు, బుడ్డ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

23లోగా ఈ క్రాప్ నమోదు, ఈకేవైసీ పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ఎచ్చెర : ప్రస్తుత ఖరీఫ్ సీజన్కు సంబంధించి ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం ఈ క్రాప్ నమోదు, ఈకేవైసీ ఈ నెల 23వ తేదీలోగా పూర్తిచేయాలని మండల వ్యవసాయాధికారి వై.సురేష్ కోరారు. రైతు సేవా కేంద్రాన్ని రైతులు సంప్రదించి, ఈ కార్య క్రమాలను నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలన్నారు.

రసవత్తరంగా గణితావధానం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ధారణ, ధార, సృజనల సమ్మేళనమే గణిత అవధానం అని గణిత అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ అన్నారు. శుక్రవారం స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో ఛైర్మన్ దక్కత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన 252వ గణిత దశావధానం కార్యక్రమం ఆద్యంతం సభికులను అలరించింది. కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ గణితంలో వివిధ 10 అంశాల పై పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి ఆశ్చర్య పర్చారు. అవధానం చివరలో అవధాని చేసిన ధారణ (మొదటి నుండి చివరి వరకు జరిగిన మొత్తం ప్రశ్న జవాబులు గుర్తుపెట్టుకొని మరల వరుస క్రమంలో చెప్పడం) అబ్బురపర్చింది. ఈ సందర్భంగా దక్కత కృష్ణమూర్తి మాట్లాడుతూ గణితం పైన ఉన్న భయాన్ని తొలగించి గణితం పైన ఆసక్తి రేకెత్తించుటకు, సమస్యల సాధనలో వేగం,ఖచ్చితత్వం ఏవిధంగా ఉపయోగిస్తూన్నారో గణిత దశావధానం ప్రక్రియ ద్వారా తెలుసుకోవచ్చునని అన్నారు. గణిత అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ మాటలాడుతూ చరవాణి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరూ దాని మోజులో పడి తమ జ్ఞాపక శక్తిని కోల్పోతున్నారని, గణితాన్ని సరైన బోధనా పద్ధతులు ఉపయోగించి బోధిస్తే ఎంతో విజ్ఞానదాయకమైన వినోదాయకమైన విజ్ఞానాన్ని పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ కె.సి పూరి, ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శంకర రావు, రవికుమార్, ఎం. పద్మజ, తనూజ, పార్వతి, సునీత, స్నేహ, సంధ్యన,సరోజ,లోలాక్షి తదితరులు పాల్గొని అవధానిని ఘనంగా సత్కరించారు.

'ఉపాధి' సామాజిక తనిఖీ సక్రమమేనా...!

- కొండను తవ్వారు కనీసం ఎలుకైనా - ప్రజాధనం రెండు లక్షల ఖర్చు

విశాలాంధ్ర - ఆమదాలవలస : గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారణకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమ లు చేసింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మరికొన్ని మెరుగులు దిద్ది అందరికీ ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో వేతనం పెంచా రు. ఉపాధి పనుల్లో సామాజిక తనిఖీలు నిర్వహించేటప్పుడు వారి వెంటే ఫీల్డ్ అసిస్టెంట్ తిరిగిన సందర్భాలు ఉన్నా యి. దీంతో పనుల పరిశీలన పారదర్శ కత ఉంటుందన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.16 మంది డిఆర్పీలు, ఇద్దరు వీఎస్ఏ లు ఇద్దరు ఎస్ఆర్పిలు 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు సేక రించిన సమాచారాన్ని గ్రామ మండల ప్రజా వేదికలో చర్చించారు. 2023 24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రజా వేదిక తీసుకున్న నిర్ణయాలను పూర్తిస్థాయిలో అమలు జరిగితే సుమారు 40 లక్షల రూ పాయలు రికవరీ చేయాల్సి ఉంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కావడం వెను క అధికారుల హస్తము ఉన్నట్లు తెలియ వచ్చింది. ఆ నిమిత్తం గాని రికవరీలు చేసేందుకు ఉపాధి అధికారులు వినపడు తున్నారు. ఇప్పటివరకు గడిచిన ఐదేళ్ల నుంచి ఇప్పటివరకు ప్రజా వేదికల్లో వెల్ల డైన అవినీతి మొత్తం ఒక పైసా కూడా రికవరీ చేసిన పాపాలు పోలేదు. అన్ని స్థాయిల అధికారులు హస్తం లేకపోతే రికవరీ ఎందుకు కాలేదు స్పష్టం చేయవ లసిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉం ది. మండలం 30 పంచాయితీల్లో సుమా రు 60 మంది వరకు మృతి చెందిన వారి పేర్లు మీద వేతనం చెల్లిస్తున్నారు. దీనిపై ఆ మొత్తాలు ఎన్ని చేతులు మారాయో అర్థం అవుతుంది. సామాజిక తనిఖీ వారు మాత్రం మా వద్దకు ఫిర్యాదు వస్తే తప్ప ఆ విషయం మాకు ఎలా తెలుస్తుం ది అని తప్పుకుంటున్నారు. గత ఏడాది ఆర్థిక సంవత్సరంలో సుమారు 16 కోట్ల రూపాయలు వివిధ పనులు చేసి అందు లో కొంత మొత్తాన్ని మెటీరియల్ కు, మరికొంత మొత్తాన్ని ఎవెన్యూ ప్లాంటేష న్ కు ఇంకొంత మొత్తాన్ని వేతన దారుల కు అందించినట్లు చూపిస్తున్నారు. 14 అంశాల్లో పత్రాలు పొందుపరిచి నివేదిక చూపించారు. వీటిని ఏడు రికార్డులలో నిక్షిప్తం చేసి అధికారులకు అందించను న్నారు. ఇదిలా ఉండగా ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్ ఉపాధి సమీక్షలో క్షేత్ర స్థాయి సమీక్ష పారదర్శకంగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆ రీతిన ఆడిట్ జరగలేదు. ప్రభుత్వ ఆదేశా లను ఖాతర చేయకుండా వ్యవహరించా రన్న విమర్శలు లేకపోలేదు. నిజానికి డి ఆర్పీలు ఎస్ఆర్పిలు వి ఎస్ ఏ లు వారికి కేటాయించిన గ్రామాల్లో ఉండాలి. స్థాని కంగా ఉండే ఫీల్డ్ అసిస్టెంట్ లతో కనీస సంబంధాలు ఉండరాదు. అయినప్పటికీ ఫలహారం నుంచి భోజనాల వరకు వారి చేతుల మీదనే అందించారు అన్న వాద న ఉంది. ఆముదాలవలసలో 30 పంచా యతీల్లో సామాజిక తనిఖీ నిర్వహించేం దుకు గాను అధికారుల వద్ద ఉన్న గ్రామా లలో జరిగిన పనులు నివేదికలో జిరాక్స్ కాపీలకు, రిసోర్స్ పర్సన్స్ గ్రామాల్లో ఉన్నప్పుడు వారికి భోజన సౌకర్యాలు కల్పించడం కోసం, అలాగే గ్రామంలోని సచివాలయం కానీ పాఠశాల వద్ద కానీ వారు బస చేయాలి. అలా ఉన్న సందర్భాలు ఎక్కడ కనిపించలేదు. ఒక పంచా యతీలో ఉన్న ఎమ్లెట్ గ్రామాలకు వెళ్లి వివరాలు సేకరించేందుకు ప్రత్యేక వసతి ఖర్చులు కూడా వారికి ప్రభుత్వమే కల్పిం చింది. అయినప్పటికీ ఫీల్డ్ అసిస్టెంట్ల సాయంతోనే రికార్డులు నమోదు చేసిన ట్లు తెలిసింది. ఆడిట్ బృందం గ్రామాల్లో వచ్చిన ఫిర్యాదుల మేరకే పరిశీలన చేసి నట్లు స్పష్టమైంది. ఆయా గ్రామాలకు మంజూరైన పనులు ఏమిటి వాటి వివ రాలు ఏమిటి అనే వాటి మీద తనిఖీలు చేయలేదు అనేది స్పష్టమవుతుంది. అంటే ఫీల్డ్ అసిస్టెంట్లు చెప్పిన విధంగా నడుచుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఆడిట్ బృందం స్థానిక ఆఫీసులోనే రికా ర్డులు సరి చేసుకుంటున్నారు. ఈ పది రోజులు గ్రామస్థాయిలో ఉన్న దాఖలాలు లేవు. చీమలవలస లో పండ్ల తోటలు వేసేందుకు ముగ్గురు రైతులకు అవకాశం కల్పించారు. అయితే ఒకరికి మాత్రం 4,800 నిర్వహణ ఖర్చు అందించారు. మిగిలిన ఇరువురికి ఒక్కొక్క మస్టర్ వేశారు. అది కూడా ఎవరి పేరున వేశారో రికార్డు చేయలేదు. ఒక రకమైన మొక్క లు ఇచ్చి మరో రకం మొక్కలు ఇచ్చినట్లు ఎస్టిమేట్ నమోదు చేసి వారికి నిర్వహణ ఖర్చులు అందించలేదు. ఈ మొత్తాలు ఎవరి ఖాతాలోకి వెళ్లావు ఉపాధి అధికా రులు స్పష్టం చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సంబం ధిత రైతులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు నివేదిక అందించనున్నట్లు వివరించారు. ఈ విషయమై ఏపీఓ లక్ష్మీ నరసమ్మ ను వివరణ కోరగా మొక్కలు ఇచ్చిన తర్వాత వారి పేర్లు రికార్డ్ చేశా మని అందుకు ఎస్టిమేట్లో మార్పు చేశా మని తెలిపారు. అలాగే ఆడిట్ బృందానికి ఉన్నతాధికారులు అందించిన నిధు ల మేరకు అందించామని వివరించారు.

ఘనంగా విశ్వకర్మ పూజ

విశాలాంధ్ర - సోంపేట : జింకిభద్ర గ్రామంలో విశ్వకర్మ పూజ ఘనంగా నిర్వహిస్తున్నారు. కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న విశ్వకర్మ పూజల్లో విశేష కార్యక్రమాలు చేపడుతున్నారు. శుక్రవారం జెడ్పీటీసీ తడక యశోద, వైసీపీ నేత తడక జోగారావు, సర్పంచ్ తామాడ పద్మావతి, ఉపసర్పంచ్ సాహుకారి జానకిరావు తదితరులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

22న కొర్లాంలో రైళ్ల నిలుపుదలపై సమావేశం

విశాలాంధ్ర - సోంపేట : ఈ నెల 22 ఆదివారం ఈ మండలం కొర్లాం గ్రామంలో రైలు నిలుపుదల సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, ఇతరత్రా వర్గాలు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

వడ్డీని వలస గ్రామంలో పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం వడ్డీని వలస గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన పొలంబడి కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే వెంకటరావు పాల్గొని తునిగా సాలీడు వంటి మేలు చేసే పురుగులు గమనించడం జరిగిందని తెలిపారు. చివరి ఎరువుగా యూరియా 20 కేజీలు మరియు పోటాష్ 15 కేజీలు వేయాలని సూచించారు. ఇతర విషయాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు హాజరయ్యారు.

కుక్కలు స్వైర విహారం... రోజురోజుకీ పెరుగుతున్న కేసులు సంఖ్య

- పట్టించుకోని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు.

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రమైన టెక్కలిలో రోజురోజుకీ వీధి కుక్కలు విపరీతంగా రహదారులపై పెరిగిపోతున్నాయి. టెక్కలి ప్రధాన రహదారిలో, వివిధ జంక్షన్ ల వద్ద, పలు వీధులలో నిత్యం విహారం చేస్తున్నాయి. టెక్కలికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి అనేకమంది ప్రజలు తమ పనులు కోసం నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అయితే వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ వాహనదారుల పై, నడిచే వాళ్ల పై దాడికి దిగుతున్నాయి. కొన్నిసార్లు క్రూర మృగాలుగా రెచ్చిపోతూ దాడిలు చేస్తున్నాయి. దీనివలన పగలు, రాత్రి ప్రజలు ఒంటరిగా వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో టెక్కలిలో ఎటు చూసినా కుక్కలు గుంపు గుంపులే కనిపిస్తున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక చోట వీధి కుక్కలు బారినపడి గాయపడిన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఈ మధ్య కొన్ని రోజుల నుండి పదుల సంఖ్యలో కుక్క కాటు కేసులు నమోదవుతున్నాయి. గురువారం ఒక్కరోజే 11 కేసులు నమోదైనట్లు వైద్య సిబ్బంది తెలిపారు. టౌన్ లో అక్కపు వీధి, తెలుకల వీధి, కంద్ర వీధి, ఇలా మరికొన్ని వీధులలో గుంపుల గుంపులుగా తిరుగుతూ దొరికిన వాళ్ళ కండరాలు పీకుతున్నాయి. వీటి వలన చిన్న పిల్లలు, వృద్ధులు, విద్యార్థులు బయటికి వెళ్లాలంటే, ముఖ్యంగా రాత్రి సమయాలలో బయటికి వెళ్లాలంటే గుంపులుగా ఉన్న కుక్కలు ఎటువైపు నుంచి వచ్చే దాడి చేస్తాయోనని భయాందోళన చెందుతున్నారు. కొన్ని నెలల నుండి గుంపులు గుంపులుగా వీధిలులో కుక్కలు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, ప్రజలు ప్రాణాలు పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు తెలియజేసిన, వివిధ పత్రికలలో ప్రచురించిన ఎందుకు పట్టించుకోవడం లేదు అని తెలియక స్థానిక ప్రజలు సతమతపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఏ ఒక్కరూ కుక్క కాటుకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.